# విద్యుత్ ఇఆర్‌సి ముందు బహిరంగ విచారణ

**శ్రీయుత కార్యదర్శి**
**తెలంగాణ రాష్ట్ర విద్యుత్ రెగ్యులేటరీ కమీషన్**
**11-04-660,5వ అంతస్తు**
**సింగరేణి భవన్, రేడ్‌హిల్స్,**
**హైదరాబాద్, 5000 04.**

ఆర్య !

విషయం : 2023-24 సంవత్సరానికి వార్షిక రెవెన్యూ ఆదాయం మరియు వ్యయంకు సంబంధించి టారీఫ్ రేట్ల నిర్ణయంపై జరుగుతున్న విచారణలో చర్చించాల్సిన అంశాలు - విచారణలో పాల్గొనుట గురించి.

&&&&

గౌరవ తెలంగాణ రెగ్యులేటరీ కమీషన్ 2023-24 సంవత్సరానికి టారీఫ్ రేట్ల నిర్ణయానికి బహిరంగ విచారణను ఆహ్వానించారు. డిస్కాంలు ప్రతిపాదించిన అంశాలపై కమీషన్ నిర్ణయం తీసుకోబోతున్నది. డిస్కాంలు ప్రవేశ పెట్టిన ప్రతిపాదనలను పరిశీలించినప్పుడు ఈ దిగువ అభిప్రాయాలను కమీషన్ దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాను.

మా ప్రతిపాదనలను విచారించి టారీఫ్ రేట్ల నిర్ణయం చేయగలరని కోరుతున్నాను. బహిరంగ విచారణకు హాజరు కావడానికి అనుమతి ఇవ్వాలని కోరుతున్నాను

**ఇట్లు**
విదేయులు


**సారంపల్లి మల్లారెడ్డి**
అఖిల భారత కిసాన్ సభ నాయకులు


23.01.2023


1-1-60/2 యం.భి. భవన్ ఆర్టీసి క్రాస్‌రోడ్స్, హైదరాబాద్. 5000 20.
Gmail : sarampally1940@gmail.com

# బహిరంగ విచారణ అంశాలు

2023-24 వార్షిక సంవత్సరానికి డిస్కాంలు ఆదాయ వ్యయాలను ప్రవేశ పెట్టాయి. రానున్న వార్షిక సంవత్సరంలో రూ. 10,535 కోట్లు లోటు ఆదాయం చూపుతూ ప్రతిపాదనలు రెగ్యులేటరీ కమీషన్‌కు ఇచ్చారు. ఈ లోటు భర్తీ చేయడానికి ఎలాంటి ప్రతిపాదనలు చేయలేదు. వారు ప్రతిపాదించిన ఆదాయాలు ఈ విధంగా ఉన్నాయి.

| డిస్కాం | కావాల్సిన ఆదాయం | టారీఫ్ ద్వారా వచ్చే ఆదాయం | లోటు |
|---|---|---|---|
| ఎస్‌పిడిసిఎల్ | 36,963 | 33,521.34 | 3,211 |
| ఎన్‌పిడిసిఎల్ | 17,096 | 9,737.0 | 7,324 |
| మొత్తం | 53,059 | 43,259 | 10,535 |

ఈ లోటును భర్తీ చేయడానికి ఎలాంటి ప్రతిపాదనలు లేనందున రానున్న కాలంలో "ట్రూఅఫ్" పేరుతో భారాలు మోపడానికి డిస్కాంలు ప్రయత్నం చేస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన సబ్సిడీలు కూడా ఈ ప్రతిపానలో చూపలేదు.

2022-23 సంవత్సరం రూ. 6,078.73 కోట్లు టారీఫ్ రేట్లు పెంచారు. ప్రభుత్వ సబ్సిడీ ఉన్నప్పటికీ కొంత లోటు చూపించారు.

**- 2022-23 సంవత్సరానికి లోటు రూ. 4,097.28 కోట్లు చూపారు.**

**- ప్రభుత్వ సబ్సిడీ రూ. 5,651.65 కోట్లు ఇచ్చినప్పటికీ లోటు చూపారు.**

2023-24 సంవత్సరానికి ప్రతిపాదనలో కూడా ప్రభుత్వ సబ్సిడీని, లోటు బడ్జెట్ పూడ్చుకోవడానికి గౌరవ రెగ్యులేటరీ కమీషన్ డిస్కాంలకు సూచనలు చేయాలి. డిస్కాంలు ఏటా లోటు బడ్జెట్‌లను చూపుతూ రుణగ్రస్తులు అవుతున్నారు. 2018 నుండి 2022 వరకు డిస్కాంలు ప్రతిపాదనలే రెగ్యులేటరీ కమీషన్‌కు ఇవ్వలేదు. పాత టారీఫ్ రేట్లనే అమలు జరిపారు. ఆ విధంగా డిస్కాంలు పెద్ద ఎత్తున లోటును చూపాయి.

**- గత 4 సంవత్సరాల బకాయిలు**

- 2018-19 రూ. 10,232.74 కోట్లు
- 2019-20 రూ. 7,317.29 కోట్లు
- 2020-21 రూ. 8,666.76 కోట్లు
- 201-22 రూ. 10,624.84 కోట్లు
- మొత్తం రూ. 36,841.63 కోట్లు

ఈ లోటును పూడ్చడానికి 2022-23 సంవత్సరం ప్రతిపాదనలో ఎలాంటి సూచనలు లేవు.

ఈ కాలంలో 1.డెవలప్‌మెంట్ చార్జీలు, 2. ఎసిడి (ఆడిషనల్ కన్‌జంప్షన్ డిపాజిట్) పేర కోట్ల రూపాయలు డిస్కాంలు వసూలు చేశాయి. దీనికి రెగ్యులేటరీ కమీషన్ అనుమతి లేదు. ఎలాంటి బహిరంగ విచారణ జరపలేదు.

**రెగ్యులేటరీ కమీషన్ ప్రకటన :**

జనవరి 2023 నెలలో రెగ్యులేటరీ కమీషన్ చేసిన ప్రకటన వినియోగదారులపై భారాన్ని మోపుతున్నది. "ఫ్యూయల్ సర్‌చార్జ్ బాకీలను" డిస్కాంలు ప్రతి రెండు మాసాలకొసారి ఎలాంటి విచారణ లేకుండా వినియోగ దారుల నుండి వసూలు చేసుకోవచ్చని ప్రకటించారు. ఇప్పటికే సరైన గణాంకాలు అనుసరించని డిస్కాంలు వినియోగదారులపై "ఫ్యూయల్ సర్‌చార్జ్ పేరుతో" అదనపు భారాలు మోపే అవకాశం ఉంది.

## మిగులు విద్యుత్ అమ్మకం :

2023-24 వార్షిక సంవత్సరానికి 83,113 మిలియన్ యూనిట్లు అవసరమని డిస్కాంలు నిర్ణయించాయి. అంతకు మించి విద్యుత్ ఉత్పత్తి అవుతున్నది. 13,441 మిలియన్ యూనిట్లు అదనపు ఉత్పత్తిని డిస్కాంలు వినియోగేతరులకు అమ్మాలి. అదనపు విద్యుత్‌ను అమ్మడానికి గౌరవ కమీషన్ యూనిట్‌కు రూ.3.20లు నిర్ణయించింది. అదే కమీషన్ విద్యుత్ కొనుగోలుకు, డిస్కాంలకు సగటున రూ.4.49 యూనిట్‌కు నిర్ణయించింది. అనగా మిగులు విద్యుత్ అమ్మకంలో ప్రతి యూనిట్‌కు రూ.1.29లు నష్టపోతున్నారు. ఈ అమ్మకాన్ని కొనుగోలు చేసిన ధరకు అమ్మడం ద్వారా వినియోగదారులపై భారాన్ని తగ్గించవచ్చు.

**సాంప్రదాయ విద్యుత్ వినియోగం :** పర్యావరణ పరిరక్షణ పేరుతో థర్మల్ విద్యుత్‌ను తగ్గించి సాంప్రదాయ విద్యుత్‌ను వినియోగించాలని కేంద్రం చేసిన సూచనలకు అనుగుణంగా 1.సోలార్, 2. గాలి, 3. హైడల్ విద్యుత్‌ను వినియోగించాలని నిర్ణయిస్తున్నారు.

2023-24లో 11,966 మిలియన్ యూనిట్లు అదనపు లభ్యత ఉంటుందని డిస్కాంలు సూచించాయి. హైడల్ 5,415 మిలియన్ యూనిట్ల లభ్యత ఉంటుంది. విద్యుత్ ఉత్పత్తిచేసే (పవర్ పర్చేస్ అగ్రిమెంట్) ద్వారా సొలార్ తృప్తికి అదనపు ధర నిర్ణయించి భారాలు వేస్తున్నారు. థర్మల్ విద్యుత్‌ను ఉపసంహరించడం వల్ల వినియోగదారులపై భారాలు పెరుగుతాయి. ఇప్పటికే థర్మల్ విద్యుత్ కేంద్రాలను అదనంగా స్థాపించాం. అవి విద్యుత్‌ను సరఫరా చేస్తున్నాయి.

**అదనపు విద్యుత్ ఉత్పత్తి :**

1. యాదాద్రి 2×800 మొదటి దశ (01.12.2023కు) రెండవ దశ 01.02.2024కు పూర్తి అవుతుందని అంచనా వేశారు.
2. తెలంగాణ ఎస్‌టిపిపి 2×680 (0101.2023కు) మొదటి దశ, 01.07.2023 రెండవ దశ పూర్తి అవుతాయి.
3. ఎన్‌టిపిసిలో రావాల్సిన 396 మెగవాట్లు అక్టోబర్ 22 నుండి వస్తుంది.
4. ఎన్‌టిపిసి 735 మెగవాట్లు 01.04.2023కు పూర్తి అవుతుంది.
5. మరో 1000 మెగవాట్లు 01.04.2023కే పూర్తి అవుతాయి.
6. ఈ విధంగా జరిగిన ఉత్పత్తిని తగ్గించడం వల్ల వినియోగదారులపై భారాలు పడడమేగాక విద్యుత్ ఉత్పత్తికి పెట్టిన పెట్టుబడి వృదా అవుతుంది.
7. రెన్యూవబుల్ విద్యుత్‌కి ప్రభుత్వ ప్రచారం చేస్తున్నదే తప్ప ఇప్పటికీ అందుబాటులోకి తగినంత విద్యుత్ రాలేదు.

**సిఎండి ప్రకటన :**

రాష్ట్ర విద్యుత్ సిఎండి ఈ మధ్య ప్రకటిస్తూ “విద్యుత సంస్థలు నష్టాల్లో ఉన్నాయి. అవి తమ అంతరంగీక సామర్థ్యాన్ని పెంచుకోవాలి.” అంటూ ప్రకటించారు. గత నుండి అనేక బహిరంగ విచారణలలో డిస్కాంలు అంతరంగీక సామర్థ్యాన్ని పెంచుకోవాలంటూ వినియోగదారులు ఎన్నిసార్లు చెప్తున్న అందుకు తగిన విధంగా స్పందించడంలేదు. టాన్‌ఫార్మర్‌లు-సబ్ స్టేషన్‌లు-కండక్టర్-కనక్షన్లు సరిగా లేక అదనపు విద్యుత్ వినియోగం అవుతున్నది. అవసరానికి మించి నష్టాలు పెరుగుతున్నాయి. డిస్కాంలు చెప్పిన నష్టాలకు మించి నష్టాలు జరిగినప్పటికీ ఆ నష్టాలను వ్యవసాయ విద్యుత్ వినియోగంపైకి తోసివేసి తప్పుకుంటున్నాయి.

**ప్రీపేడ్ మీటర్లు :** కేంద్ర ప్రభుత్వం ఒత్తిడితో ప్రీపేడ్ మీటర్లను (ముందు డబ్బులు చెల్లించే విధానం) పెట్టాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇప్పుడున్న పోస్టుపేడ్ మీటర్ల వల్ల జరిగిన నష్టాలు ఏమిటి ? ప్రైవేట్ వినియోగదారులు సక్రమంగా

బిల్లును చెల్లిస్తున్నారు. ప్రభుత్వ సంస్థలు, పెద్ద పరిశ్రామాధిపతులు కోట్లలో బిల్లులు చెల్లించకపోవడం జరుగుతున్నది. ఇందుకు ప్రభుత్వం బాధ్యత వహించి వెంట వెంట చెల్లింపులు చేసే విధంగా బడ్జెట్‌లలో కేటాయింపులు పొందు పర్చాలి.

ప్రతి మీటర్‌కు డిస్కాంలు రూ.300లు చెల్లించడం ద్వారా ప్రీపేడ్ మీటర్లు వస్తాయి. ఇప్పటికే రాష్ట్రంలో 1.65 కోట్ల కనక్షన్లు ఉన్నట్లు అంచనా. ఇందులో 27 లక్షల కనక్షన్లు వ్యవసాయరంగంవి తొలగించినప్పటికీ డిస్కాంలపై భారం పడుతుంది. ఆ భారాన్ని మరో రూపంలో వినియోగదారులపై వేస్తారు. అందువల్ల ప్రస్తుతం ఉన్న పోస్ట్‌పేడ్ మీటర్లనే వినియోగించాలి.

**కేంద్ర ప్రభుత్వ జోక్యం :** రెగ్యూలేటరీ కమీషన్లకు నియమించే వారిని విద్యుత్‌శాఖ నుండి రిటైర్డ్ అయిన వారిని నియమించాలని ఈ మధ్య కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేసింది. అంతేగాక ప్రీపేడ్ మీటర్లను పెట్టాలని కేంద్రం రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తున్నది. రాష్ట్రాల అనుమతి లేకుండానే పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం 2003 విద్యుత్ సవరణ బిల్లును ప్రవేశ పెట్టింది. ప్రస్తుతం అది సెలక్ట్ కమిటీకి వెళ్లింది. రైతు నాయకులతో సంప్రదించాకనే బిల్లును ప్రవేశ పెడతానిని ప్రధాని ప్రకటించినప్పటికీ అందుకు భిన్నంగా పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశ పెట్టడం జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి సబ్సిడీలు విద్యుత్ వినియోగదారులకు ఇవ్వకూడదని కేంద్ర ప్రభుత్వం చెప్తున్నది. అంతేగాక "కాస్ట్ టూ ప్రోడక్షన్" ప్రకారం ప్రతి వినియోగదారుడు చెల్లించాలని, క్రాస్ సబ్సిడీని తొలగించాలని ఆదేశిస్తున్నది. ప్రస్తుతం రాష్ట్రంలో అదనపు విద్యుత్ ఉన్నప్పటికీ థర్మల్ విద్యుత్‌ను తగ్గించాలని కోరడంతో తెలంగాణ రాష్ట్రంలో వినియోగదారులు విపరీతంగా నష్టపోతారు.

రాజ్యాంగం రీత్యా విద్యుత్ రాష్ట్ర జాబితాలో ఉంది. కానీ, కేంద్రం కార్పోరేట్ సంస్థలకు లబ్ది కలిగించడానికి పై విధానాలతోపాటు "ప్రీపేడ్ మీటర్ల విధానాన్ని" తీసుకొస్తున్నది. దీని వలన లక్షల మంది వినియోగదారులు విద్యుత్ వినియోగం నుండి దూరం అవుతారు.

రాష్ట్రాల విద్యుత్ రెగ్యూలేటరీ కమీషన్ల నియామకం కూడా కేంద్రం కనుసన్నల్లో జరగాలని ఆదేశించడం జరుగుతున్నది. అందుకు తగిన ప్రకటనలు చేశారు. కేంద్రం తన జోక్యాన్ని ఉపసంహరించుకునే విధంగా రెగ్యూలేటరీ కమీషన్ రికమండేషన్లు చేయాలి.

పై అంశాలను గమనంలోకి తీసుకోవడంతోపాటు బహిరంగ విచారణలో పాల్గొని మరిన్ని అంశాలను మీ దృష్టికి తేవడానికి అవకాశాన్ని ఇవ్వాలని కోరుతున్నాను.

**ఇట్లు**

విధేయులు

**సారంపల్లి మల్లారెడ్డి**

అఖిల భారత కిసాన్ సభ నాయకులు

23.01.2023 1-1-60/2 యం.బి. భవన్ ఆర్టీసి క్రాస్‌రోడ్స్, హైదరాబాద్. 5000 20.

Gmail : sarampally1940@gmail.com